అమ్మాయిల్ని
రేప్ చేసి
హత్య చేస్తున్న
ఆ హంతకుడు
దొరికాడా?

# మర్డర్ స్కీం

గంటి
రమాదేవి
కథ

రోష్నా భయం భయంగా నడుస్తూ వుంది. ఊరి పొలిమేరవరకు ఉన్న లైట్ల కాంతి దూరమై చాలాసేపయింది.

రోష్నా ఇంటర్మీడియట్ మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ గ్రూపు తీసుకుంది. అందరు టీనేజర్స్‌లాగా రోష్నా ఎమ్‌సెట్ ప్యాసయి ఇంజనీరింగ్‌లో చేరాలని కోరిక. ఇంజనీరింగ్ ఏ గ్రూపు తీసుకోవాలన్నది ముందే నిర్ణయించుకుంది.

ఆమె స్నేహితులంతా ఇంచుమించు అవే ఆలోచనా ధోరణిలో వున్నారు. ఎమ్. సెట్ రేంక్ వస్తే గవర్నమెంట్ కాలేజీ, రాకపోతే డొనేషన్ కట్టి కర్ణాటకలో, వీలైతే బెంగుళూరులో చదవాలని ప్లాను వేసుకుంది.

వెధవకెమిస్ట్రీ కొరకరాని కొయ్యగా వుంది. ఎంత చదివినా గుర్తుండడంలేదు. సింబల్స్, కెమ్‌నేమ్స్, కేటలిస్టులు, రియాక్షన్స్ అంతా గందరగోళం. లెక్కలూ, ఫిజిక్స్ ఫర్వాలేదు. మినిమమ్‌గా కావాల్సిన తొంభై శాతం సాధించగలనన్న విశ్వాసం వుంది.

రోష్నా పాలుకారే వరికంకిలా వుంటుంది. పండిన యాపిల్‌లా నిగనిగలాడుతూ వుంటుంది. గట్టిపడని, మెత్తని గోధుమ గింజలా నాజూగ్గా వుంటుంది.

రోష్నా తండ్రి హర్‌భక్ష్ సింగ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్. పంజాబ్‌నుంచి వచ్చాడు. ఆంధ్రాలోనే చాలాకాలం సర్వీసు. మైనింగ్ కార్పొరేషన్ చీఫ్‌నుంచి ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఎం.డి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు వచ్చి పడ్డాడు.

నార్త్‌నుంచి వచ్చిన ఎవ్వరూ తెలుగు నేర్చుకోరు. అదో రకం చులకన భావన. తెలుగు కష్టం అంటారు. విధిలేక ఆడవాళ్లు పనిమనుషుల వకాబ్లరీ నేర్చుకుని నెట్టుకొస్తారు.

రోష్నాకి తెలుగు వ్రాయడం, చదవడం రా



వచ్చు.

దంతూరి, మైనంపాటి, చల్లా, మల్లాది నవలలు ఆవురావురని చదివేస్తుంది. ఒకటి రెండు కవితలు 'కోయిలా'కి పంపింది. ఫోటోతో సహా అచ్చయింది. వారం తిరిగేసరికి రెండు వందల ఉత్తరాలు వచ్చాయి. చాలా మటుకు అర్థం పర్థం లేనివి.

ఒకటే ఆమెకు నచ్చినది. ఎడిటర్‌నుంచి.

''బాగా రాస్తున్నారు. ఇంకా రాయండి'' అని.

కాలేజీలో కెమిస్ట్రీ క్లాసు అయిన తర్వాత కారుగురించి ఎదురుచూసింది.

తొమ్మిదయిపోతున్నా కారు రాలేదు.

ఏమయిందో? అనుకుంటూ రోడ్డుమీదకు వచ్చింది.

మిగిలిన విద్యార్థులంతా వెళ్లిపోయారు.

కొంతమంది లూనాలమీద, సన్నీలమీద, కొందరు బస్సుల్లో -

కారు వస్తుందని ఆగిపోయింది రోష్ని.

అదే పొరబాటు!

కాలేజీ ఊరుకు దూరంగా వుంది. దానికితోడు 'అరుణా గార్డెన్స్' టౌన్‌షిప్ మరో చివర వుంది. అదీ దూరంగా.

నడుచుకుంటూ బయలుదేరింది... ఎక్కడయినా కారు ఎదురుపడొచ్చు. బస్సులో వెడితే కనబడదు. ఆటోలో వెళ్లినా మిస్ అవవచ్చు.

'అరుణా గార్డెన్స్ టౌన్‌షిప్' కొండమీద వుంది. దాదాపు రెండు కిలోమీటర్లు ఖాళీ ప్రదేశం. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవనంగా అభివృద్ధి చేయాలని ఆ స్థలాన్ని ఎవరికీ ఇవ్వలేదు. దారికిరుప్రక్కలా చెట్లు, పైకి వెడుతున్నకొద్దీ రోడ్డుప్రక్క లోయ అనూహ్యంగా భయపెడుతూ వుంటుంది. పగలే చీకటిగా వుంటుంది. చెట్లు, పొదలు, తీగలు అల్లిబిల్లిగా అల్లుకుని, చిక్కటి వలలా అల్లుకుని వుంటాయి.

రాత్రిపూట ఆ లోయ మేల్కొంటుంది.

క్రూర మృగాలయిన తోడేలు, పులి పున్నుగుపిల్లి(?) జాతిబుగాని, నక్కలు, పాములు యథేచ్ఛగా తిరుగుతూ వుంటాయి. వేగంగా వెళ్లే కార్లకింద పడి నలిగిపోయిన పాములు, తేళ్లు అక్కడ నివసించేవాళ్లకు దిన దృశ్యమే.

రోష్ని బితుకుబితుకుమంటూ కొండ ఎక్కుతూ వుంది.

పది పదిహేనునిమిషాలకోసారి ఓ కారు దూసుకుంటూ పోతూ వుంది. లిఫ్ట్ అడగాలంటే జంకుగా ఫీలయి ఎవరినీ అడగలేదు. లిఫ్ట్ అడిగితే ఆ పరిచయం అక్కడితో ఆగితే ఫర్వాలేదు.

తన చదువులో ఎటువంటి అలజడి సృష్టిస్తుందో అని ఆమె భయం.

అది ఆమె చేసిన రెండవ పొరబాటు.

నిర్మానుష్యంగా వున్న ఆ రోడ్డులో రోష్నికు తోడు నిశ్శబ్దం.

అప్పుడు తిట్టుకుంది.

ఊరిలో ఎక్కడా చోటులేనట్టు ఇక్కడకు వచ్చి ఇళ్లు కట్టుకోవాలి?... (మరి తను ఆ ఇరుకు సందుల్లో, బిజీ మార్కెట్లలోవుండగలదా?)

ఈ చీకట్లో తనకు హాని చేసేవి క్రూర మృగాలేకాదు. మనుషులుకూడా... పరువంలో వున్న ఆడపిల్ల పంచదార చిలకలాంటిది. ఎంత ఋషిలాంటివాడికైనా రిమ్మతెగులు పుట్టుకు వస్తుంది.

''రోష్నీ''

వెనుకనుండి దగ్గరగా పిలుపు.

ఉలిక్కిపడింది.

వెన్నులో జలదరింపు షాక్‌లా ఆమె శరీరం విదిలించి కొట్టింది.

గుండెవేగం పెరిగింది.

''ఎవరు?'' అంది తెలుగులో. కాలేజీ పిల్లలు తెలుగువాళ్లయినా ఆమెతో ''క్యా యార్ యారో'' అంటూ హిందీలో మాట్లాడుతారు ఆమెతో. అదీ సరిగ్గా వచ్చిచావదు. మధ్యలో ఇంగ్లీషు.

''భయపడకమ్మా. నేను'' అన్నాడు ఆ వ్యక్తి.

''మీరా? అంకుల్ - ఎవరో అని హడలిపోయాను''

''ఫర్వాలేదు. కారు ఏమయింది?''

''సచ్చినాడు డ్రైవరు ఎక్కడ సచ్చాడో'' కోపం పెల్లుబుకుతూ వుండగా అంది ఆమె.

ఆమె గమనించలేదు. అతను దగ్గరగా వచ్చాడు. హఠాత్తుగా అతను -

ఒక నానో సెకండు అంత టైములో ఆమెను రోడ్డు ప్రక్కనుంచి ప్రక్కనున్న లోయవైపు తీసుకువచ్చాడు. బిత్తరపోయింది రోష్నా... నమ్మినవాడు.

రోష్నా చేతిలోపుస్తకాలు చెదిరిపోయాయి.

ఏమవుతుందో తెలుసుకునే లోపున ఆమె నాజూకైన చేతుల్ని విరిచి పట్టుకున్నాడు. ''ఫట్''మన్న శబ్దంతో చేయి గూడు దగ్గర ఎముక విరిగింది.

''అమ్మా'' అని బాధగా అరిచింది. అది ఆమె గొంతుదాటి రాలేదు. క్రమంగా స్పృహ తప్పింది. చేతికి గ్లోవ్స్ వేసుకున్నాడు. ఆమెనుంచి బట్టలను వేరుచేశాడు. అపస్మారక స్థితిలో వున్న రోష్నా శరీరాన్ని ఛిద్రం చేశాడు. తనతో తెచ్చిన విలక్షణమైన ఆయుధాన్ని ఆమె శరీరంలో గుండె క్రిందుగా బలంగా గుచ్చాడు.

గ్లోవ్స్ విప్పి జేబులో పెట్టుకుని రోడ్డెక్కాడు.

అంతా నిమిషాల్లో...

ఆ చీకటిలో ఎవరూ అతన్ని చూడలేదు.

చూసినా డిన్నర్ తర్వాత వాకింగ్‌కు వచ్చిన ఆ కాలనీ నివాసి అనుకుంటారు.


నిమిషాల్లో పువ్వులాంటి రోష్నా జీర్ణశాఖలా రోడ్డుపక్కన పడి వుంది. కొన్ని నిమిషాలే...

★ ★ ★

మునియాండికి ఆ రోజు భళ్లున తెల్లవారింది.

అతను 'అరుణా గార్డెన్స్' ఏరియా స్టేషన్ హౌస్ ఆఫీసర్. ధనికులు, అధికార్లు వుంటారు కాబట్టి పెట్టీ కేసులేవీ వుండవు. ఇంచుమించు అందరికీ చౌకీదార్లుంటారు కాబట్టే దొంగతనాల ప్రసక్తీ లేదు. పది అడుగుల ఎత్తున ప్రహరీలు, ఆపైన ఇనుపముళ్ల కంచె. లోపల అలారం సిస్టమ్స్, పెద్ద బలమైన తలుపులు - దొంగలెవరూ ఆ ఛాయలకు రారు.

మునియాండి చిత్తూరు జిల్లావాడు. ప్రతీ వృత్తిలోనూ పొరపాట్న కొంతమంది వచ్చేస్తుంటారు. పోలీసుగా చేరవలసినవాడు లెక్చరర్‌గానూ, దైవభక్తి, సాధువర్తన కలవాడు పోలీసుగానూ, రక్తం చూసి భయపడేవాడు



డ్యాక్టర్‌గానూ, ఫైల్సన్నా, ఆఫీసన్నా ఎలర్జీ వున్నవాడు ఆఫీసర్‌గానూ... మునియాండి మురుగన్ భక్తుడు. భయస్తుడు. తప్పిపోయి పోలీసు ఫోర్సులోకి వచ్చాడు.

ఎంక్వయిరీకి వెళ్లినప్పుడు రోష్నీ శరీరాన్ని చూసి భయపడ్డాడు. రోష్నీ తల్లిదండ్రులు, హర్‌భక్ష్ సింగ్, ప్రీతమ్‌లు పడిపడి ఏడ్చారు. పదిహేడేళ్లు పెంచిన పసిడిబొమ్మ. క్రూరంగా, దారుణంగా అంతం చేయబడింది. మునియాండి వాళ్లకన్నా ఎక్కువగా ఏడ్చేశాడు.

మునియాండి అంత భయంలోనూ ఒక విషయం గమనించాడు.

ఎక్కడా హత్యాయుధం కనబడలేదు.

హర్‌భక్ష్‌సింగ్ పలుకుబడిగల పెద్ద ఆఫీసరు కాబట్టి ప్రశాంతమైన సరస్సులాంటి పోలీసు యంత్రాంగంలో పెద్ద రాయి పడ్డట్టు అయింది.

మునియాండి సంగతి తెలిసిన డి.ఎస్.పీ సత్యనారాయణరెడ్డి అతన్ని అక్కడ్నుంచి బదిలీచేసి ఇన్‌స్పెక్టర్ పరశురాంని నియమించాడు.

పరశురాం డి.ఎస్.పీకి మాత్రమే నమ్మకం కలిగించినవాడుకాదు. డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరున్న ఆఫీసర్.

హత్యాస్థలానికి హుటాహుటిన వెళ్లాడు పరశురాం. నిశితంగా పరిశీలించాడు. ఘర్షణ జరిగిన దాఖలాలేమీ లేవు. మెంటల్‌గా నోట్ చేసుకున్నాడు పరశురాం ఆ విషయాన్ని.

హంతకుడు హతురాలికి పరిచయస్తుడయ్యుండాలి. లేదా రియాక్ట్ అయ్యే వ్యవధి లేకపోయుండాలి!

రెండో కారణం నిజమై వుంటే మత్తుమందు ప్రయోగం జరిగి వుండాలి... రోష్నీలాంటి యువతి 'మోటార్‌రెస్పాన్సెస్' చురుగ్గా వుంటాయి.

పోస్టుమార్టం రిపోర్ట్సు వచ్చేవరకు తన ఆలోచనలకు నిర్ధారకత్వం ఏర్పడదు. ఈ లోపల పరశురాంను దొమ్మరిపురుగులా వేధించిన సమస్య... హత్యాయుధం కనబడలేదు.

మునియాండి ఫస్ట్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు ప్రకారం పదునైన ఆయుధం శరీరం గుండె రైట్ సైడ్‌న కట్ చేసినట్టు కనబడింది.

అప్పుడు తెలిసింది.

వేరే ఏరియాలలో రెండు వారాల క్రితం ఇటువంటిదే ఇంకో హత్య జరిగింది.

అక్కడా హత్యాయుధం దొరకలేదు.

అక్కడా గుండె ప్రాంతంలో గాయంవల్ల ప్రాణం పోయింది.

అదీ టీనేజ్ అమ్మాయే...

రిపోర్టులో 'ట్రేసస్ ఆఫ్ స్పెర్మాటోజోవా' కనిపించింది.

అంటే బలాత్కారం.

రేప్ అండ్ మర్డర్!

టీనేజ్ గర్ల్!

పరశురాం ఆఫీసునుంచి బయటకు వచ్చాడు. 'హోండా' మోటార్ సైకిలెక్కి ఆ ఏరియా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు.

పరశురాం ఆరడుగుల శరీరం, తీక్షణమైన కళ్లు, పట్టుదలా, దీక్షా వెలువరించే వదనం, పోలీస్ ఫోర్సులో అందరికీ పరిచయమే. ఎటెన్షన్‌లో నిలబడి సెల్యూట్ చేశాడు. ఆ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటకృష్ణ.

''లుక్ మైడియర్ - టీనేజ్ మర్డరర్ - అది మీ ఏరియాలోనే కదూ'' పరశురాం అడిగాడు.

ఫైలు ముందుపెట్టాడు వెంకటకృష్ణ.

అవే పరిస్థితులు.

అమ్మాయి ఎం.సెట్‌కు ప్రిపేర్ అవుతోంది. లెక్కలలో కొంచెం వీక్. పట్టుదలగా చదువుతోంది. రోష్నీ అంత అందగత్తె కాదుకాని అనాకారి కాదు.

పేరు శివకామి. లిటిల్‌ఫుడ్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న పరమేశ్వరన్ కూతురు.

ఇద్దరిలో కామనాలిటీలు చాలా వున్నాయి.

ఇద్దరూ ఎమ్‌సెట్‌కు ప్రిపేరవుతున్నారు. ఇద్దరికీ ఒకే సబ్జక్టులో కొంచెం వీక్!

టీనేజీ అమ్మాయిలే ఇద్దరూ!

హత్యాయుధం ఇక్కడా లేదు!!

నేరం రుజువుచేయలంటే ఇటువంటి కేసుల్లో ముఖ్యంగా మోటివ్ వుండాలి. మోటివ్ ఎంత ముఖ్యమో హత్యకుపయోగించిన ఆయుధం అంతే ముఖ్యం.

సూర్యకాంతిలో కెంపులా ఒక విషయం అర్థమవుతోంది. ఇద్దర్నీ ఒక్కరే చంపి వుండాలి!!

పరశురాం వెంకటకృష్ణకు థాంక్స్ చెప్పి స్టేషన్‌కు వచ్చాడు.

రోష్నా రిపోర్టు వచ్చింది.

''నో క్లోరోఫాం''

''ట్రేసెస్ ఆఫ్ సెమన్ ఆన్ క్లాత్స్''

పరశురాం కళ్లముందు భయంకరంగా రెండు పదాలు కనబడ్డాయి.

''రేప్ అండ్ మర్డర్!''

★ ★ ★

వారం తర్వాత కూడా ఇన్వెస్టిగేషన్ ముందుకు సాగలేదు. రోష్నా తల్లి తండ్రుల్ని విచారించాడు పరశురాం. రోష్నా చాలా ఇండస్ట్రియస్! ఎమ్. టీ. వీ, సినిమాలు, స్నేహితులు ఇవేవీ తన చదువుకి అడ్డంకిగా అంగీకరించలేదు. అన్నమూ, నీళ్లు తాగకుండా తలుపులు బిగించుకుని గంటలతరబడి చదివేది.

పరమేశ్వరన్‌ను కలిశాడు పరశురాం.

శివకామి కష్టపడి చదివే పిల్ల. నాట్యంలో అరంగేట్రం ఇచ్చింది. వీణమీద త్యాగరాజ కీర్తనలు చక్కగా వాయించగలదు.

దీనిలో పరిశోధనకు పనికి వచ్చేవి ఏవీ కనబడలేదు.

అప్పుడు జరిగింది మూడో హత్య.

నగ్మా తబస్సుమ్ -

పేకేజింగ్ ఇండస్ట్రీ, ట్రాన్స్‌పోర్ట్ ఫ్లీట్ ఓనర్, రీగల్ చెయిన్ హోటల్ ప్రొప్రయిటర్ హాజీ యూనస్ కూతురు.

తబస్సుమ్ కాలేజీలో చదువుతోంది.

## మాయం

''చాలా థాంక్సండీ, మీతో మాటాడుతున్నంతసేపు టైమే తెలియలేదు. నా తల నొప్పికాస్త మాయమయింది''

''మాయమవలేదు. అది నేరుగా నా తల్లోకి వచ్చింది!''

-సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోన్కల్)



ఇంటర్మీడియేట్.

బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్స్.

ఎమ్.సెట్. పరీక్షకు ప్రిపేర్ అవుతోంది.

చిదిపి దీపం పెట్టే అందం నగ్మా తబస్సుంది.

యూనస్ అభ్యుదయవాది... భార్య వద్దన్నా కూతుర్ని చదివిస్తున్నాడు. అందంలోనే కాక చదువులోనూ ఫస్ట్ నగ్మా.

కరకు గుండెల పాషాణ హృదయుడు ఆ హంతకుడు ఆమెను పొట్టన పెట్టుకున్నాడు.

రోష్ని, శివకామి కేసుల్లో లాగే కొట్టొచ్చే పోలికలు ఇక్కడా.

ఘర్షణ లేదు.

రేప్ అండ్ మర్డర్.

ముఖ్యంగా ఇక్కడా హత్యాయుధం లేదు.

గాయం వుంది. గాయం చేసిన ఆయుధం లేదు.

యూనస్ దుఃఖానికి అంతులేదు.

క్రమక్రమంగా అది కోపంగా మారింది. పట్టలేని క్రోధంగా మారింది. అది.

''బద్మాష్ ఎవరో చెప్పండి. మిగిలినవి నేను చూసుకుంటాను'' పళ్లు కొరకుతూ అన్నాడు పరశురాంతో.

పరశురాం రక్తం ఉడుకుతోంది.

రోష్ని, శివకామి, నగ్మా వీళ్లందరూ క్రీమీ లేయర్ ఆఫ్ సొసైటీ - విలువైన విద్యార్థులు. సమాజానికి కావలసిన విలువైన పౌరులు.

ఎవరు చంపుతున్నారు వీళ్లని?

ఏం ప్రయోజనం ఆశించి?

మర్డర్ చేయడమెందుకు రేప్ తర్వాత!

అప్రయత్నంగా పరశురాం వళ్లు జలదరించింది.

''మరో జాక్ రిప్పర్?''

''మరో రామన్''

''మరో ఆటో శంకర్''

మానసికంగా రోగగ్రస్థులై భయంకర హంతకులైనవాళ్లు. బట్!

వై టీనేజ్ గర్ల్స్!! వై ఓన్లీ టీనేజ్ గర్ల్స్!!!

పై వాళ్లెవరూ డాక్టర్లు, ఇంజనీరు కావాలని కోరుకునే అమ్మాయిలను హత్యచేయలేదే?

పరశురాంకు హఠాత్తుగా తన స్నేహితుడు పునీత్ గుర్తుకు వచ్చాడు.

పునీత్ పేరుపొందిన సైకియాట్రిస్ట్.

టీనేజ్ అమ్మాయిలను చంపే మానసికరోగి గురించి పునీత్ ఏమైనా చెప్పగలడా?

డాక్టర్ పునీత్ క్లినిక్ పరమహంసా టవర్స్‌లో నాలుగో అంతస్తులో మూడు, నాలుగు ఫ్లాట్లు.

క్లినిక్ కం హౌస్‌గా రెండు ఫ్లాట్లు తీసుకున్నాడు.

ఇండియాలో సైకియాట్రిస్ట్‌ని 'పిచ్చి డాక్టరు' అంటారు. పునీత్ ఆ ఇమేజ్‌ని చెరిపేశాడు.

పైకి మామూలుగానే వుంటూ లోపల భయంకరమైన మానసిక రుగ్మతలున్నవాళ్లున్నారు.

దైవవశాత్తు వాళ్ల ఆలోచనలు కార్యరూపం దాల్చవు.

పరశురాం వెళ్లేసరికి పునీత్ ఎవరో లేడీ పేషంట్‌తో మాట్లాడుతున్నాడు.

ఆమె వెళ్లేంతవరకు బయట కూర్చున్నాడు.

పసుపు పచ్చటి శరీర ఛాయ, ఆకాశం నీలం రంగు పట్టుచీరె, కాళ్లకు పసుపు, నిండుగా పైట... ఇరవై ఐదుపైన ముప్పై లోపు వయస్సుంటుంది. చూడగానే గౌరవభావం కలిగేలా ప్రశాంత వదనం. ఆమె వెళ్లిపోయింది.

పునీత్ పరశురాంను చూడగానే లోపలికి ఆహ్వానించాడు.

''హల్లో పునీత్! భిజీయా!''

పునీత్ నవ్వి అన్నాడు.

''ఇడియాలో సైకియాట్రిస్ట్‌లకు అంత గిరాకీ లేదు. ''ఏమిటిలా వచ్చావు?''

పరశురాం క్లుప్తంగా చెప్పాడు. టీనేజ్ హత్యలగురించి.

పునీత్ శ్రద్ధగా విన్నాడు. కొన్ని పాయింట్లు నోట్ చేసుకున్నాడు.

''పరశురాం - నువ్వనుకున్నట్లు ఈ హంతకుడు మానసిక రోగి కాదు. దానికి అంటే అలా నేను అనుకోవడానికి రెండు కారణాలున్నాయి. ఒకటి ఈ మర్డరర్ కాలేజీ స్టూడెంట్స్‌నే చంపుతున్నాడు. అందరూ టీనేజ్ అమ్మాయిలను కాదు. అందరు స్టూడెంట్స్‌నీ కాదు. ఎంసెట్ రాసేవాళ్లనే.

రెండోది దేనితో హత్యచేస్తున్నాడో తెలియకుండా ఆయుధం మాయం చేయడం.

ఐ థింక్ హి ఈజ్ ఏ జీనియస్!

జీనియస్ రేపిస్ట్''

పరశురాం అనుకుంటున్నవాటికి అక్షరరూపం ఇచ్చాడు పునీత్.

వేరే యాంగిల్‌లో ఆలోచిస్తాడనుకున్న పునీత్ తన థియరీనే చెప్పడంతో నిరాశపడ్డాడు.

డెలిబరేట్‌గా మాట తప్పిస్తూ అన్నాడు పరశురాం.

''సారీ పునీత్- నేను అలా అనుకోవడంలేదు. ఈ అమ్మాయిలంతా కాలేజీలో చదువుతున్నారు. అందంగా వున్నారు. నగ్మా, రోష్నీ అద్భుత సౌందర్యవతులయితే శివకామి సౌందర్యవతే.

కాలేజీ స్టూడెంట్ పెర్వర్టెడ్ సెక్స్ మానియాక్ వీళ్లందర్నీ వెంటాడి తన కోరిక తీర్చుకుని చంపేస్తుండే అవకాశం వుందికదా!''

పునీత్ నవ్వి అన్నాడు.

''మనలాటి ప్రతి మనిషిలోనూ మృగమున్నాడు. అది మన చదువువల్ల, సంస్కారంవల్ల బలహీనపడి షాడో రూపంలో వుంటూ మన ఆలోచనలను వక్రమార్గంలో పెడుతుంది. అదృష్టవశాత్తు ఆ ఆలోచనలు మిలియన్లలో, బిలియన్లలో ఒక్కటైనా వాస్తవికరూపం దాల్చదు. నువ్వు చెప్పేది లిబిడో ప్రేరక శక్తి. ప్రకోపశక్తి. అది సృష్టికి మూలం. అది దేవుడిచ్చిన అద్భుత వరం. అదే లేకపోతే ఒక్క జనరేషన్‌తోనే ప్రపంచ జనాభా ముగిసిపోయేది.

అఫ్‌కోర్స్ నా పేషంట్ల సంగతి నేనెవరితోనూ డిస్కస్ చేయను. నీ కేసుగురించి కామన్ గుడ్ గురించి అడుగుతున్నావు కాబట్టి చెబుతున్నాను.

## వారసురాలు?



చక్కని కుటుంబ కథా చిత్రాల నిర్మాతగా పేరుగాంచిన టి.వి.డి. ప్రసాద్. ఆయన దర్శకుడు మౌళి గతంలో అశ్వని నాచప్పని, కథానాయికగా పెట్టి హిట్ చిత్రాలు నిర్మిస్తూ వస్తున్నారు. ఆమె పెళ్లి చేసుకుని వెళ్లిపోయినాక, జయసుధని కథానాయకురాలిగా పెట్టి 'ఆంటీ' చిత్రాన్ని రూపొందించారు. ఇది విజయవంతం అయింది. మరలా ఇప్పుడు 'పెళ్లాల రాజ్యం' చిత్రంలో కూడా జయసుధ ప్రముఖ పాత్ర వహిస్తోంది. చూస్తుంటే టి.వి.డి ప్రసాద్ సంస్థలో అశ్వనీ నాచప్ప స్థానాన్ని జయసుధ ఆక్రమించిందా? అని అడిగితే, ''కథాపరంగా మాకు దొరికే కథలలో జయసుధ సూట్ అవుతోంది. అందుకే పెట్టుకుంటున్నాం'' అన్నారు నిర్మాత టి.వి.డి. ప్రసాద్.

- సుబ్బారావు

ఇందాక నువ్వు చూసిన ప్రౌఢ ఒక విచిత్ర సమస్యతో బాధపడుతోంది.

ఆమె కలలోకి ప్రతిరోజూ పరాయి యువకులు వస్తున్నారు. సాంప్రదాయరీతుల్లో పెరిగిన ఆమె ఈ కలలగురించి క్రుంగిపోతూ వుంది. ఇది లిబిడో సైడ్ ఎఫెక్ట్. ఇటువంటి కలలు చాలామంది ఎంజాయ్ చేస్తారు. కొంతమంది అవి కావాలని కోరుకుంటారు. బహుకొద్దిమందికి ఇవి మనస్తాపాన్ని కలిగిస్తాయి. బట్ వాస్తవం వేరు. అది కంట్రోల్‌చేయడం మనిషి చేతిలో లేదు. ఆ ఊహలే కథలు, నవలలు, సినిమాలు...''

''నేనడిగినది?'' పరశురాం అర్ధోక్తిలో ఆగాడు.

''ఇది మానసిక రోగి పనికాదు.'' పునీత్ నిశ్చయంగా అన్నాడు.

''థాంక్స్ పునీత్ - నేను అనుకుంటున్నదే నువ్వు బలపరిచావు. ఇప్పుడు నా పరిశోధన ఇంకో యాంగిల్‌లో వుంటుంది'' అని బయటకు నడిచాడు.

అదే సమయంలో పరశురాం గురించి ఫోన్ మ్రోగుతోంది.

కమిషనర్ ఆఫ్ పోలీస్‌నుంచి.

మరో యువతి టీనేజర్ క్రూరంగా చంపబడింది.

★ ★ ★

పరశురాంకు తెలయకుండానే నగరమంతా పుకార్లు మొదలయ్యాయి.

లోకల్ పేపర్లు వాటికి బలాన్నిచ్చాయి

స్టాండర్డ్ పేపర్లకు అవి ఇంతవరకు రాలేదు.

ఈ మర్డర్‌తో అవి చూస్తూ ఊరుకోలేదు.

నెమ్మదిగా మొదలైన అలజడి గగ్గోలుగా మారింది.

అసెంబ్లీలో చర్చకు వచ్చింది.

ఈసారి హతురాలు లలితా శివస్కంధ కుమారి.

అనేకసార్లు గీతాయజ్ఞాలు నిర్వహించి, సన్యాసాశ్రమం స్వీకరించిన మౌనానంద స్వామీజీ మనుమరాలు. పూర్వాశ్రమంలో స్వామి కొడుకు ఇప్పుడు టింబరు వ్యాపారం చేస్తున్న చైతన్య ప్రభు. అతని కూతురు లలితా శివస్కంధ కుమారి.

★ ★ ★

పరశురాం హత్యాప్రదేశాన్ని చూశాడు.

డిటో డిటో డిటో.

కుమారి కూడా ఎమ్.సెట్‌కు చదువుతోంది. ఫిజిక్స్‌లో వీక్. పట్టుదలకు మారుపేరు.

కార్డియాలజీలో ఎం.ఎస్ చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. పున్నాగ పువ్వులా అందంగా ముద్దుగా పెరిగింది.

మనుమరాలి మరణవార్త విని కూలిపోయాడు మౌనానంద. తన శిష్యుడైన హోమ్ మినిస్టర్‌కు ఫోన్ చేశాడు.

పెట్రోలుతో తడిపిన జనపతాడులా భగభగమని మండింది ప్రభుత్వ యంత్రాంగం.

అన్ని దారులూ రోమ్‌లో ఆగిపోయినట్టుగా అన్నీ ఎంక్వయిరీలు పరశురాం దగ్గరే ఆగిపోయాయి.

రోజూ చెట్టునుంచి పడే పండే అయినా ఆ క్షణంలో మాత్రమే తట్టింది భూమ్యాకర్షణ శక్తి గురించి న్యూటన్‌కు.

ఎంత మేధావి అయినా సమయబద్ధుడే!

కుమారి కేసు వచ్చేంతవరకు తట్టలేదు పరశురాంకు.

ఈ పిల్లలందరూ వేరువేరు కాలేజీలలో చదువుతూ వుండవచ్చు. వేర్వేరు లెక్చరర్ల దగ్గర ట్యూషన్స్ చెప్పించుకుంటూ వుండవచ్చు. అయితే వీళ్లందరూ ఒకదగ్గర కలిశారు.

అది కామన్ థ్రెడ్. ఏక సూత్రం. అది కనుక్కోవాలి.

ముందు నగ్మా చదివిన కాలేజీకి వెళ్లాడు పరశురాం.

ప్రిన్సిపాల్ పర్మిషన్ తీసుకుని నగ్మా స్నేహితుల్ని కలిశాడు.

పోలీసు యూనిఫాం వేసుకోలేదు... భయపడతారని. సివిల్ డ్రెస్‌లో చార్మింగ్ హీరోలో వుంటాడు పరశురాం. ముందు బిడియపడినా ఒక్కొక్కళ్లే పెదవి విప్పారు.' ఇక ఆ తర్వాత ప్రవాహమే.

బియ్యాన్నీ, తుక్కునీ దూగరును వేరుచేయగల మేధావి పరశురాం. ఆ యువతుల మాటలు ముత్యాలలో ఒకే ఒక్క ముత్యాలసరం బాగా ఆకర్షించింది.

మర్నాడు శివకామి చదివిన ట్యుటోరియల్ దగ్గరకు వెళ్లాడు. ఆ కాలేజీలో మరో ముగ్గురే వున్నారు ఆడపిల్లలు. ఎక్కువగా ఏమీ తెలియలేదు.

రోష్నీ కాలేజీలో చాలా విశేషాలు తెలిశాయి. రోష్నీ ఫ్లైయింగ్‌కూడా చేస్తోందిట.

అక్కడా మరో ముత్యాల సరం దొరికింది.

చివరగా కుమారి చదివే ట్యూషన్‌లో ముఖ్యమైన సమాచారం దొరికింది.

వాళ్లందరికీ ఒకటే సమస్య.

''చదివినది గుర్తు వుండడంలేదు''

ఏ విద్యార్థికైనా వుండే కామన్ ప్రాబ్లం... అందరిలాంటి వాళ్లుకాదు రోష్నీ, నగ్మా, శివకామి... కుమారి.

పట్టుదలకు మారుపేరు. ప్రతీ సమస్యను పరిష్కరించుకోగల సమర్థులు.

మెరుపులా తట్టింది అప్పుడు.


పరీక్షల ముందు జ్ఞాపకశక్తిని పెంపొందించే మందులు, చిట్కాల ఎడ్వర్‌టైజ్‌మెంట్లు''

లైబ్రరీలో పాత పేపర్లు తీసుకున్నాడు.

ప్రతీ 'కాలం' పరీక్షగా, నిశితంగా చూశాడు.

మూడు గంటల తర్వాత అతని శ్రమ ఫలించింది. హిప్నాటిజంద్వారా ఏకాగ్రత. దాని ద్వారా జ్ఞాపకశక్తి.

మాత్రలవల్ల, మందులవల్ల జ్ఞాపకశక్తి పెరగదని, 'మెచ్యూరిటీ' చిన్న వయస్సులోనే సాధించిన ఈ యువతులకు తెలుసు. అందుకే సైంటిఫిక్ రీజనింగ్‌కు నిలబడే ఇటువంటి వాటిని ఆశ్రయించి



వుండవచ్చు. అక్కడ కనిపించాడు హిప్నాటిస్ట్ 'అక్షరప్రియ.

లాజిక్ ప్లస్ గేస్‌వర్క్.. అదే డిటెక్షన్.

పరశురాం తన హోండా మోటారుసైకిల్‌మీద హుటాహుటిన బయలుదేరాడు.

''అక్షరప్రియ - మైండ్ పవర్ డెవలప్ త్రూ హిప్నాటిజం''

'రత్నదీప' అపార్ట్‌మెంట్‌లో వుంది అక్షరప్రియ ఆఫీసు.

పరశురాం రిసెప్షన్‌లో రాగానే తన కార్డు ఇచ్చి అక్షరప్రియను చూడాలని చెప్పాడు.

వెంటనే పిలుపు వచ్చింది లోపలకు రమ్మని.

అక్షర ప్రియ వస్సు ముప్పై ఐదు లోపలే వుండవచ్చు. ఆరోగ్యంగా మెయిన్‌టెయిన్ చేస్తున్న శరీరం.

''గుడ్ మార్నింగ్ డాక్టర్... సారీ మీరు మెడికల్ డాక్టర్ కాకపోయినా మీరు మైండ్ డాక్టరే''

''నెవ్వర్ మైండ్''

విచిత్రమైన కంఠధ్వని. నాగిన్ వాయిద్యంలోని మెలోడి. హిప్నాటిజం డాక్టర్‌కు వుండవలసిన క్వాలిఫికేషన్. చక్కటి మాడ్యులేషన్ వున్న వాయిస్.

''మైండ్ డెవలప్ గురించి-''

అక్షర ప్రియ నవ్వి అన్నాడు. ''మీకు...''

''నాకు కాదు. మా అమ్మాయికి. పరీక్షల్లో సరిగ్గా చేయలేకపోతోంది''

''నో ప్రాబ్లం... హిప్నాటిజంద్వారా కాంసెంట్రేషన్ వచ్చేటట్టు చెయ్యొచ్చు...''

''ఎంసెట్ మళ్లీ ఏడాది ఇద్దామని''

''ఎంసెట్ యా...''

''పాపం... ఈ మధ్యన చాలామంది అమ్మాయిల్ని చంపేశాడో దుర్మార్గుడు. అందరూ ఇంటర్‌వాళ్లే''

పరశురాం ఆ మాటలంటూ అక్షరప్రియ ముఖంలోకి చూశాడు మారే భావాల గురించి.

అక్షరప్రియ మామూలుగానే వున్నాడు.

''ఇంటర్ వాళ్లనందర్నీ చంపుతాడా?'' ప్రశ్నించాడు.

''లేదు. అమ్మాయిల్ని మాత్రమే''

''ఐసీ- టీనేజ్ అమ్మాయిల్ని మాత్రమేనన్నమాట... అయితే జాగ్రత్తగా వుండాలి''

''ఎవరు-జాగ్రత్తగా వుండాలి''

''అందరు అమ్మాయిలు. ఎంసెట్ ప్రయత్నించేవాళ్లందరూ. నాకూ ఒకమ్మాయి వుంది''

పరశురాం ఆశ్చర్యంగా అన్నాడు.

''మీకు అంత పెద్దమ్మాయి వుందా?''

''లేదు అమ్మాయి లాంటిది. మేనకోడలు''

★ ★ ★

అక్షరప్రియ దగ్గర్నుంచి వచ్చిన తర్వాత సీక్వెన్షియల్‌గా తన పరిశోధనా కాగితంమీద పెట్టాడు పరశురాం. బంగారపు గనిని తవ్వి వేల టన్నుల మట్టిని శుద్ధిచేస్తే గురివింద గింజంత బంగారం దొరకవచ్చు.

పరశురాంకు అది దొరికింది.

పరశురాం తన అసిస్టెంట్లిద్దరినీ పిలిచి వారికేవో ఆదేశాలిచ్చాడు.

★ ★ ★

మధుమతి బొండుమల్లెలా నిండుగా వుంటుంది. బాగా పండిన డొంక సంపంగి రంగులో మేనిచ్చాయ. ఐదు అడుగుల నాలుగంగుళాల ఎత్తుతో తండ్రి పోలికలు పుణికి పుచ్చుకుంది. నల్లటి పట్టులాంటి కురుల బ్యాక్‌గ్రౌండ్‌లో స్వచ్ఛమైన చర్మపు కాంతితో మెరిసే చంద్రబింబంలాంటి ముఖవర్చస్సు.

ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం. మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ గ్రూప్. మిగిలిన సబ్జక్ట్లన్నీ పర్వాలేదు కెమిస్ట్రీ తప్ప. దాన్నికూడా లొంగదీసుకోగలనన్న ధీమా వుంది ఆమెకు. రోజుల తరబడి ఒకటి రెండు గంటల విశ్రాంతి మాత్రం తీసుకుని, చదువుతూ వుంటుంది. అలసట కనబడనీయదు ముఖంమీద.

ఆ రాత్రి తన గదిలోకి వచ్చిన మామయ్యను చూసి అంది. ''ఏమిటి మామయ్యా ఇలా వచ్చావు''

''అమ్మా మధుమతీ చాలా జాగ్రత్తగా వుండాలమ్మా... వాడెవడో హంతకుడు అమ్మాయిలను చంపుతున్నాడుట...''

''నాకేం భయం మామయ్యా - నువ్వు వుండగా - అమ్మా, నాన్నా పోయిన తర్వాత నువ్వే నా తండ్రీ, తల్లీ''

''అవుననుకో - అయినా నీ జాగ్రత్తలో నువ్వు వుండు'' అని వెళ్ళిపోయాడు.

అతను అక్షరప్రియ.

మధుమతి మేనమామ.

★ ★ ★

పరశురాంకు కావలసిన సమాచారం అందింది. తన అసిస్టెంట్లద్వారా.

టీనేజ్ మర్డరర్ నెక్స్ట్ విక్టిమ్ను ఎలాగైనా రక్షించాలి. ఆ హంతకుడిది ఇది ఆఖరి ప్రయత్నం కావాలి.

పరశురాం మెదడు వేగంగా పనిచేస్తోంది. ఇక కొన్నిరోజులే అనుకున్నాడు.

★ ★ ★

మధుమతి గుండెల్లో భయం భయలుదేరింది. భయం అన్నది ఇన్నాళ్ళూ తెలియదు. ఇప్పుడు తన మనస్సులో ప్రవేశపెట్టబడింది.

ఎప్పుడు ఎలా వస్తాడో తెలియదు.

ఆ హంతకుడు అజ్ఞాతంగా వుంటూ ప్రాణాలు తీస్తున్నాడు. తాజాగా వీచే గాలికోసం మధుమతి కిటికీ తలుపులు తీసే వుంచుతుంది.

ఆరోజు వాటన్నిటినీ మూసివేసింది.

చెదిరిన ఆలోచనలవల్ల మనసు నిలకడలేదు. చదువుమీద ఏకాగ్రత కుదరడంలేదు.

రాత్రి పదిగంటలయింది.

మామయ్య తన గదిలో పడుకుని వుంటాడు.

## ఆనందం



''రాత్రిపూట నిద్ర రావడంలేదు డ్యాక్టర్'' అన్నాడు పేషంట్.

''ఆహా... మీలాంటివాడికోసం చాలానాళ్ళుగా అన్వేషిస్తున్నానండి. దేవుడే మిమ్మల్ని నా దగ్గరకు పంపించాడన్నమాట'' ఆనందపడిపోయాడు డ్యాక్టర్.

''ఎందుకనీ...''

'నైట్వాచ్మేన్ లేడండి. చాలా ఇబ్బందిగా వుంది''

- కిరణ్కుమార్ (శ్రీహరికోట)

ఈ సమయంలో దగ్గర వుంటే ధైర్యంగా వుంటుంది.

ఎందుకో లైటు తీసేసింది.

భవనం మొత్తంమీద తన గదిలో లైటు వెలగడం హంతకుడికి తన ఆచూకీ ఇవ్వడంకాదా!

పుస్తకాలన్నీ సర్ది మంచంమీద శరీరం వాల్చింది. నిద్ర రావడంలేదు.

గాడ్రెజ్ తాళం వేసి తాళాలు మంచంకింద పెట్టుకుంది. కళ్లు పూర్తిగా తెరుచుకుని ఎలర్ట్‌గా ఏ చిన్న శబ్దమైనా వినేటట్టుగా శరీరాన్ని ఎటన్షన్‌లో పెట్టింది.

అంతలోనే ఆలోచన.

హంతకుడు ఈరోజే వస్తాడని ఏమిటి?

అదీ రాత్రే అనికూడా లేదు.

దాదాపు గంట గడిచింది.

సస్పెన్స్‌భరించలేనంతగా వుంది. అప్పుడు వినబడింది దూరంగా. ప్రహరీగోడ దగ్గర అలికిడి.

అరుణా గార్డెన్స్ ఒక ఇంటికీ, రెండో ఇంటికీ చాలా దూరం వుంటుంది.

అప్పుడామెకు అనిపించింది. చిన్న గది అయితే బాగుండేది. మామయ్య క్లినిక్ అయితే సందడిగా వుంటుంది. ఫ్లాట్లలో ఎవరో తిరుగుతూ వుంటారు.

దబ్బున్న చప్పుడయింది.

ఎవరో కాంపౌండ్ వాల్ దూకారు. శబ్దం రాకుండా రబ్బర్ షూస్ వేసుకున్నట్టున్నారు. గాలి నేలనుంచి బూటు బరువుకు తొలగించబడే చిన్న శబ్దం 'హిస్' మని వినిపిస్తోంది.

మధుమతి చెవుల్ని రిక్కించి వింది.

ఆ అడుగుల చప్పుడు తన గదిముందు ఆగిపోయింది. ఆమె ధైర్యంగానే వుంది. తలుపు తాళం వేసివుంది. తాళం చెవులు తన దగ్గరే వున్నాయి.

కాని ...

ఏవో తాళాలతో తలుపు తెరిచిన చప్పుడు.

భయంతో బిగుసుకుపోయింది మధుమతి.

చీకట్లో నల్లటి ఆకారం. తలుపు తెరుచుకుని అక్కడ నిలబడి వుంది. తాపీగా ఆ ఆకారం మధుమతి దగ్గరకు వచ్చింది. ఆ చీకటిలో తళుక్కున మెరిసింది ఆకారపు చేతిలోని ఆయుధం. చటుక్కున పైకి లేచిన చెయ్యి బలంగా మధుమతి గుండెవైపు వేగంగా వచ్చింది.

''కెవ్వు''మని ఆ భవనం దద్దరిల్లింది.

వచ్చినట్టుగానే వెళ్లిపోయింది ఆకారం... తలుపు తాళం వేసి.

హత్యాయుధాన్ని మధుమతి శరీరంనుంచి వేరుచేసే ప్రయత్నం చేయలేదు - కొన్ని క్షణాల తర్వాత...

★ ★ ★

తెల్లవారుతుండగా పరశురాం ఇంట్లో ఫోను మ్రోగింది.

యోగాభ్యాసం చేస్తున్న పరశురాం గబుక్కున టెలిఫోను అందుకున్నాడు. అక్షరప్రియ ఫోను.

''ఘోరం జరిగిపోయిందిసర్. అనుకున్నంతా అయింది. మధుమతిని పొట్టన పెట్టుకున్నాడు ఆ హంతకుడు''

''హత్య ఎప్పుడు జరిగింది?'' మామూలుగా అడిగాడు.

''ఏమో తెలియదు... రాత్రి ఒంటిగంటవరకు చదువుతుంది మధుమతి. తెల్లవారుఝామున మెలకువ వచ్చింది. మధుమతి గదికి వెళ్లాను. తలుపు తట్టాను. తెరవలేదు. మొద్దునిద్రపోదు మధుమతి. అందుకే ఫోనుచేశాను''

పరశురాం నవ్వి అన్నాడు ''తలుపు తియ్యకపోతే హత్య జరిగినట్టేనా?'' అక్షరప్రియ

కోపంగా అన్నాడు. ''మీ పోలీసులు అన్నీ లైటుగా తీసుకుంటారు''

తనలో నవ్వుకున్నాడు పరశురాం ఈ అభియోగానికి. ''అన్నీ లైటుగానా?''

★ ★ ★

అరుణా గార్డెన్స్‌లో అక్షర ప్రియ ఇల్లంతా పోలీసులతో బిలబిలలాడుతూ వుంది. ఎలా తెలిసిందో ప్రెస్‌వాళ్లుకూడా వచ్చేశారు. మధుమతి ఎంత పిలిచినా తలుపు తెరవలేదు. పరశురాం ఫోర్స్ ఉపయోగించమన్నాడు.

కొన్ని నిమిషాల తర్వాత మధుమతి గది తలుపులు తెరుచుకున్నాయి.

పరశురాం లోపలికి వెళ్లే ప్రయత్నం చేయలేదు.

అక్షరప్రియ లోపలకు వెళ్లి చూశాడు. అతని ముఖం పాలిపోయింది. అక్కడ మధుమతి లేదు.

''శవాన్ని ఎత్తుకుపోయినట్టున్నాడు?'' అన్నాడు అక్షరప్రియ ఆశ్చర్యంగా.

అప్పుడు పోలీసు ఫోటోగ్రాఫర్ అతని తొట్రుపాటును, అబ్బురపాటును కెమెరాలో బంధించాడు.

ప్రెస్ వాళ్లు మధుమతి గది ఫోటోలు తీశారు.

పరశురాం వాళ్లతో అన్నాడు. ''హంతకుడు చాలా జీనియస్. తన ఓవర్ కాన్ఫిడెన్స్‌తో తప్పులో కాలేశాడు''

అక్షరప్రియవైపు బలంగా అడుగులు వేస్తూ వుంటే గుమ్మం వైపు పారిపోయే ప్రయత్నం చేశాడు అక్షరప్రియ.

పరశురాం బలమైన పోలీసు చేతులనుంచి అతను తప్పించుకోలేకపోయాడు. అక్షర ప్రియ ఈజ్ ది మర్డరర్!

''ఫ్రెండ్స్ ఇతనే ఆ భయంకర రాక్షసుడు. అమాయకులైన ఆడపిల్లలను దారుణంగా రేప్‌చేసి చంపేశాడు'' పరశురాం అన్నాడు. కొన్ని క్షణాల నిశ్శబ్దం - నమ్మలేనట్టు ఎవరో అడిగారు.

''మధుమతి ఎక్కడ?''


''ఆమె క్షేమంగా వుంది మా దగ్గర''

''వివరంగా చెప్పండి సార్'' అడిగారు అక్కడివాళ్లు నోట్‌బుక్స్ తెరుస్తూ.

★ ★ ★

అక్షరప్రియ హిప్నాటిస్ట్ కావడం ఒక

# కాలమే నిర్ణయించాలి!



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ రాజకీయ రంగప్రవేశం గురించి తమిళనాడు ప్రజానీకం, రాజకీయ నాయకులు, ఆయన అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే ఆయన మనోగతం అధ్యయనం చేస్తే మాత్రం తప్పకుండా రాజకీయాలలోకి వచ్చే సూచనలే కనిపిస్తున్నాయి. ఓ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ నన్ను రాజకీయాలలోకి రమ్మని పలువురు వత్తిడి చేస్తున్నారు. నాకైతే రావాలని లేదు. కాకపోతే అన్నా డి.ఎం.కె. పార్టీమీదగాని, ఆ పార్టీ సభ్యులమీదగాని ఎలాంటి దురభిప్రాయం లేదు. ఎటొచ్చీ ఇప్పుడు పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి మీదనే, ఈ ముఖ్యమంత్రే మరోసారి తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే నష్టపోయేది ముఖ్యంగా పేదప్రజలు. వారిని రక్షించాలి. అందుకే ఏం చెయ్యాలో అర్థం అవ్వడంలేదు'' అన్నారు. - సుబ్బారావు

ఏక్సిడెంట్. అతనికి ఈ శాస్త్రంకూడా రాదు. ప్రెస్ ఎడ్వర్‌టైజ్‌మెంట్ గుప్పించి కొంతమంది విద్యార్థులను ఆకర్షించి వాళ్లకు తనకు తోచిన చిట్కాలు చెప్పేవాడు.

అప్పుడు వచ్చారు రోష్నీ, శివకామి, నగ్మా, కుమారీలు.

అక్షరప్రియకు స్వంత ఆస్తిలేదు. అంతా మధుమతిదే. తల్లిదండ్రులు లేని మధుమతికి మేనమామ గార్డియన్.

ఆ సమయంలో అక్షరప్రియ పెర్‌వర్టెడ్ మైండ్ ఒక ఆలోచన తట్టింది. తన చేతికి తడి అంటకుండా మధుమతిని అంతం చేయాలి. తనకు తెలుసు ఏమాత్రం పొరబాటు జరిగినా మొదటి అనుమానితుడు తనే అవుతాడని. కాని ఆస్తి కావాలంటే రిస్క్ తీసుకోవాలి.

అందుకే పథకం ప్రకారం తన స్టూడెంట్స్ అయిన నలుగురినీ అనుమానం రాకుండా చంపాడు.

సహజంగా అందరి ఆలోచనలు మరో జాక్-ది-రిప్పర్ మీదో, ఆటోశంకర్ మీదో వుంటాయని ఊహించాడు. అది నిజమైంది. ఎంత మేధావి అయినా తప్పు చేసేటప్పుడు తడబడక తప్పదు. మొదటిసారి కలిసినప్పుడు నేను ఇంటర్ విద్యార్థినులగురించి చెబుతూ వుంటే అక్షరప్రియ ఎంసెట్ ప్రస్తావన తెచ్చాడు. నేనసలు ఆ మాట చెప్పలేదు. ఏ పత్రికలోనూ వివరాలు రాలేదు. గొర్రెదాటుగా అందరూ టీనేజ్ మర్డర్స్ అన్నారేతప్ప వివరాలు లేవు. దానితో అనుమానం మొదలైంది.

అక్షరప్రియ గురించి పరిశోధనలో మధుమతికుండే అపారమైన ఆస్తిపాస్తులు వెలుగులోకి వచ్చాయి. అప్పుడు అర్థమైంది ఇతని సినిస్టర్ ప్లాన్.

మధుమతిని తొలగించడానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి హంతకుడికి. ఆమె వంటి ఇంటి కుందేలు... మా అసిస్టెంట్ ఆమె ప్రక్క గదిలో వుంటూ వెయ్యి కళ్లతో రక్షించాడు. అక్షర ప్రియ పొడిచాననుకున్నది తలగడ దిండును మాత్రమే''

''హంతకుడు మధుమతిని చంపబోయేముందు ఎందుకు రేప్ చేయలేదు'' ఎవరో అడిగారు.

''మొదటినుంచి హంతకుడు అందరినీ తప్పుదారి పట్టించాలని చూశాడు. అందులో హత్యాయుధం ఒకటి - మధుమతిని చంపడమే అతని లక్ష్యం. అదీ కాక మధుమతిమీద అటువంటి భావం చిన్నప్పటినుండి తన దగ్గరే పెరగడంవల్ల వుండదని ఊహించాను. రేప్ చెయ్యడం మిస్‌లీడ్ చేయడానికే...''

''హత్యాయుధం'' ప్రశ్నించారు గుంపులో ఒకరు.

''మధుమతికున్న ఇండస్ట్రీస్‌లో ఐస్ ఫ్యాక్టరీకూడా వుంది. తనకు తన క్లినిక్ ట్రీట్‌మెంట్‌కు కావాలని బాకు ఆకారంలో ఐస్ తయారుచేయించాడు. అక్కడ పనిచేసే వర్కర్ ఎవిడెన్స్ వుంది. బాకు మౌల్డ్ మాకు హేండోవర్ చేశాడు. హత్య జరిగిన ప్రతిసారి ఈ మంచుబాకు తయారుచేసి ఇచ్చామని చెప్పాడు ఆ వర్కర్. గడ్డకట్టిన నీరు పాషాణంలా మారుతుంది. సూటిగా వుండే ఐస్‌నైఫ్ సులభంగా మనుషుల ప్రాణాలు తీసేది. తర్వాత కరిగి నీరై రక్తంతోపాటు కారిపోయేది. అలా హత్యాయుధం దొరకకుండా జాగ్రత్తపడ్డాడు''

పరశురాం చెప్పడం ఆపి వెనక్కు చూశాడు.

అక్కడ నిలబడి వుంది మధుమతి. టీనేజ్ హంతకుడినుంచి తప్పించుకున్న మొదటి వ్యక్తి.

★ ★ ★